APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 19-04- 2025


సంపుటి : 16 | సంచిక : 156 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు



**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి.



జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

### రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్

# క్లస్టర్ ఏర్పాటు

### సిఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం




**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు

పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం

నగరంపై క్యుములోనింబస్ మేఘాలు ఆవరణ



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్‌ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## భూభారతితో సమస్యలకు చెక్

- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్‌ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు
- వెంకటాపూర్‌లో భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి



**ములుగు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్షమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ద ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు.



## పేదరికం నుండి బయటపడుతున్న జనం

కేంద్రం అనుసరిస్తున్న విధానాలే కారణం

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**కర్నూలు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలులోని గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ కరెంటు-తో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జీలకే విద్యుత్ వినియోగించుకుంటు-న్నారు. ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం, విద్యుదుత్పత్తికి మళ్లీ అదే నీటిని వాడటం చాలా మంచి విధానం. ఈ విధమైన ఆలోచనలు, యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుకు 60 సంవత్సరాలకు పైగా పని చేసే సామర్థం ఉంది. అతి త్వరలో పూర్తి సామర్థంతో పనిచేస్తుంది.

## వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

### మహారాణాప్రతాప్ సింహ విగ్రహావిష్కరణలో రాజ్‌నాథ్



**ఛత్రపతి శంభాజీనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మేవాడ్‌ని పాలించిన మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు- చేసిన మహా రాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతరం కొందరు వామపక్ష చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని ఈ సందర్భంగా సూచించారు.

దళిత విద్యార్థులు వివక్షను

## ఎదుర్కోరాదు

### రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి

### కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి.



# వడగళ్ల వాన బీభత్సానికి నేలకొరిగిన వరి పంటలు

- మన్నాన్ పల్లి గ్రామ శివారులో పెద్ద మొత్తంలో నేలకొరిగిన వరి పంటలు
- ఆరుగాలం పండించిన వరి పంటలు నేలరాలి దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు
- వరి పంట సాగులో భాగంగా 1 ఎకరాకు రూ.30 వేల లాగోడి పెట్టుకున్న నిరుపేద రైతులు
- కోతకు వచ్చే సమయంలో వరి ఎన్ను గింజలు రాలి,వరి కంకులు నేలకు ఒరిగి నష్టపోయిన రెట్కతులు అప్పులు చేసి పండించిన వరి పంట నేలపాలు
- ప్రభుత్వమే పెద్ద మనసుతో పంట నష్టపరిహారాన్ని,ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్న మన్నాన్ పల్లి గ్రామ రైతులు
- మమ్మల్ని ఆదుకోండి సారూ..అంటూ అధికారులకు ప్రాధేయ పడుతున్న మన్నాన్ పల్లి గ్రామ రైతులు



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కురిసిన వడగళ్ల వానకు, ఈదురు గాలుల బీభత్సానికి వరి గింజలు పూర్తిగా నేలరాలి,వరి కంకులు నేలకు అడ్డం ఒరిగి వరి పంటలు పూర్తిగా నష్టపోయామని మన్నాన్ పల్లి గ్రామ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మన్నాన్ పల్లి గ్రామానికి చెందిన వరి పండించిన బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని మన్నాన్ పల్లి గ్రామ శివారులో మన్నాన్ పల్లి గ్రామ రైతులు సుమారు 300 ఎకరాల్లో వరి పంటలను పండిస్తున్నారు.వరి పంట సాగులో భాగంగా డిసెంబర్-జనవరి నెలల మధ్య రైతులు వరి పంట సాగును మొదలు పెట్టారు.వరి పంట సాగు లో భాగంగా దశలవారీగా రైతులు ముందుగా వరి పొలాల్లో వరి నాట్లు,తదుపరి వరి కలుపులు,వివిధ రకాల ఎరువుల మందులు, చల్లేటి మందులు,వివిధ రకాల స్ప్రే లు,వరి ఎన్ను పెరగడానికి వివిధ రకాల మందులు కొడుతూ ఎకరానికి రూ.30 వేల రూపాయల వరకు ప్రతి రైతు లాగోడిని పెట్టుకొని వరి పంటలను సాగు చేస్తున్నారు. కొంతమంది రెట్కతులు వారి దగ్గర ఉన్న డబ్బులను పంటలకు పెడితే, మరి కొంతమంది రైతులు డబ్బులు లేక అప్పులు చేసి మరి వరి పంటలకు లాగోడిని పెట్టుకొని పంటలను సాగు చేస్తున్నారు.వరి పంట వారంరోజుల్లో కోతకు వచ్చే సమయంలో గురువారం సాయంత్రం 5,6 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా కురిసిన వడగళ్ళ వానకు,ఈదురు గాలులకు,గాలివాన బీభత్సానికి మన్నాన్ పల్లి గ్రామ రైతులు పండిస్తున్న వరి పంటలు పూర్తిగా నేలకొరి,వరి ఎన్నుకు ఉన్న గింజలు పూర్తీగా నేల రాలిపోయి పెద్ద మొత్తంలో నష్టపోయారు.చాలా చోట్ల వరి ఎన్ను వడగళ్ళ వాన ధాటికి పూర్తిగా నేల రాలిపోయి,వరి కంకులు నేలకు ఒరిగి పంటలన్నీ చేతికి వచ్చే సమయంలో పూర్తిగా పాడైపోవడంతో రైతులు చేసేదేమీ లేక బాధను దిగమింగుతూ కన్నీరు మున్నీరు అవుతున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని మన్నాన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు సంగ్యా నాయక్ 2-12 గుంటలలో, మేఘావత్ చందర్ 3 ఎకరాలలో, కాట్రావత్ హేమ్లి బాయి 2 ఎకరాలలో,ముడావత్ గుండ్యా నాయక్ 2 ఎకరాలలో, లక్ష్మి బాయి 2 ఎకరాలలో, నేనావత్ జంకు బాయి 4 ఎకరాలలో, నేనావత్ గోపాల్ నాయక్ 1-20 గుంటలలో, ఈట్యా నాయక్ 2 ఎకరాలలో, ముడావత్ రాములు నాయక్ 1-01 ఎకరాలలో, రాజు 0-20 గుంటలలో, హీరు 0-20 గుంటలలో, పాండ్య 1-10 గుంటలలో, ఏం.కమ్లు 3 ఎకరాలలో, శాంతి బాయి 1-20 గుంటలలో, ఎం.రాజు 1-20 గుంటలలో, ఏం.రెడ్యా 1-20 గుంటల వ్యవసాయ భూముల్లో వరి పంటను పెద్ద మొత్తంలో సాగు చేస్తున్నారు.వరి పంట సాగులో భాగంగా రెట్కతులు దొడ్డు రకం (1010) వడ్లను రైతులు పండిస్తున్నారు.ఇంటియాదులు అందరు సమయం వెచ్చించి ఆరుగాలం పగలక,రేయనక కష్టపడి పొలాల్లో పనిచేసి పండించిన వరి పంట కొత కొచ్చే సమయంలో వడగళ్ల వానకు, ఈదురుగాలులకు, గాలివాన బీభత్సానికి వరి ఎన్నులకు ఉన్న గింజలు పూర్తిగా నెలరాలి,వరి కంకులు పూర్తిగా నేలకొరిగి వరి పంటలన్ని పూర్తిగా నాశనం అయ్యాయని రైతులు వాపోతున్నారు.ఆరుగాలం పండించిన వరి పంటలతోనే తినడానికి బియ్యం పట్టించి తాము కడుపు నిండా తినేవాళ్ళమని ఇప్పుడు తినడానికి కనీసం బియ్యం కూడా వచ్చే పరిస్థితి లేదని,పంటలకు పెట్టిన లాగోడి కూడా రాక తాము తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పెద్ద మనసుతో తాము నష్టపోయిన వరి పంటలకు నష్టపరిహారాన్ని అందించి, సాయం అందించి మా నిరుపేద రైతుల కుటుంబాలను ఆదుకోవాలని మన్నాన్ పల్లి గ్రామ రైతులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను,ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు.



# ఖబర్దార్ జీవన్ రెడ్డి,కవిత

- నోరును అదుపులో పెట్టుకోండి
- పోచారంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- మండల అధ్యక్షులు పుప్పాల శంకర్



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అనునిత్యం బాన్సువాడ నియోజక వర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పోచారంపై కల్వకుంట్ల కవిత,జీవన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ముక్తకంఠంతో ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.ఇటీవల కాలంలో బాన్సువాడలో జరిగిన టిఆర్ఎస్ సమావేశంలో ఆశన్న గారి జీవన్ రెడ్డి,కల్వకుంట్ల కవిత పోచారంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని.బాన్సువాడ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 10 శాతం కూడా అభివృద్ధి పనులు చేయలేని మీరు మా నాయకుడుపై విమర్శలు,అనుచిత వ్యాఖ్యలు చేయడం హెయమైన చర్య అని అన్నారు.ప్రజలకు ఏదో మభ్యపెట్టి పార్టీని అభివృద్ధి చేసుకోవాలని మీరు చేసే ప్రయత్నాలు పోచారం ముందల సాగవు అని అన్నారు. మా నాయకుడి పనితనం ఏంటో ఇక్కడ ప్రజలకు బాగానే తెలుసు. ప్రతినిత్యం ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే పోచారం గూర్చి మీరు,మీ పార్టీ వారు మాట్లాడే అర్హత లేదని. గతంలో టిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో,పోచారాన్ని స్పీకర్ గా ఉంచి ఏ విధంగా వాడుకున్నారో తెలంగాణ ప్రజానికందరికి తెలుసని ఆయన పేర్కొన్నారు.మీ పార్టీ బలోపేతం కోసం పోచారం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనీ ఆయన హెచ్చరించారు. నియోజక వర్గంలో ఏ మూలన ఏమి చేయాలనే ముందుచూపు కలిగిన నాయకుడు పోచారం. అటువంటి వ్యక్తిపై అనుచిత మాటలు మాట్లాడితే ఇక్కడి ప్రజలు అస్సలు ఊరుకోరన్నారు.ఈ ప్రెస్ మీట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మానికప్ప,మన్మోహన్ దేశాయ్, గంట్ల విఠల్,గంధపు ప్రకాష్, శివరాజ్ పాటిల్,సురారెడ్డి,కుసుమా కర్ రెడ్డి,లింగయ్య,జై రాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా "దళిత రత్న" అవార్డుల ప్రధానం



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే "దళిత రత్న" అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేష్, దళిత రత్న అవార్డులకు గ్రహీతలు డప్పు రామస్వామి,జోగు వెంకట్, బండ మహేందర్,అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య,యేసు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం






**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఎంతో ఘన చరిత్ర గల పుల్లాస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ ఆద్యాంతం ఆహ్లాదకరంగా సాగింది. గత 30 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొన్న ఏప్రిల్ 14న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తున్నట్లు గజిట్లో చేర్చిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన పుల్లాస్ ఫ్యామిలీ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఘనంగా సత్కరించారు, అదేవిధంగా లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని వెన్నంటి ఉండి అహర్నిశలు కష్టపడి ముందుకు నడిపించిన ఉద్యమ నాయకులు కళా నేతలు, పృథ్వీరాజ్ యాదవ్,తెలంగాణ విట్టల్,ఇస్మాయిల్ బాయ్,వరంగల్ శ్రీనివాస్,ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్,దరువు అంజన్న, దరువు ఎల్లన్న, అంతర్పుల నాగరాజు,వరంగల్ రవి,రామంచ భరత్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ తదితరులను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన చేతుల మీదుగా సత్కరించారు.సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. రేపటి తరంకై మనం పోరాడాల్సిన అవసరం ఉందని రాబోయే రోజుల్లో రాజ్యాధికారం మనదేనని అన్నారు.ఈ సభకు ప్రొఫెసర్ పుల్లా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నంద్యాల పట్టణంలోని ఆర్.కె పంక్షన్ హాల్ లో శుక్రవారం వెంకట నారాయణ రెడ్డి,కూతురు వివాహ ఆహ్వాన మేరకు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,భూమా బ్రహ్మానందరెడ్డి హాజరై వధూవ రులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలుచాని మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

- మండల ప్రజా సమస్యల పై ప్రత్యక్ష ఆందోళన
- సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని, మండల ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని ఇళ్ల స్థలాలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని సిద్దేశ్వరం గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.



## ప్రజల ఐక్యతను విచ్ఛిన్ననికే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు



- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు
- ఆవాజ్ జిల్లా నాయకులు అబూబకర్

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దేశ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని ఉద్దేశంతో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లు తీసుకురావడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు,ఆవాజ్ జిల్లా నాయకులు అబూబకర్ అన్నారు, శుక్రవారం నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయం అవారణంలో ప్రజాశక్తి ముద్రించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు స్పెషల్ పత్రికను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వక్ఫ్ అనేది ముస్లింలు దేవుడిపై భక్తితో దానం చేసే ఆస్తి మసీదులు, విద్యాసంస్థలు,అనాధ ఆశ్రయాలు,సమాధి స్థలాలు, దర్గాలకు మొదలైనవన్నీ ఈ వ్యవస్థ ద్వారా సంరక్షించబడుతున్నాయి, భారత రాజ్యాంగంలోని 26వ అధికరణ ప్రకారం ప్రతి మతానికి చెందినవారు తమ మతపరమైన అవసరాల కోసం సంస్థలను స్థాపించుకునే హక్కు కలిగి ఉన్నారు.దీని ప్రకారమే 1995 నాటి వక్ఫ్ బోర్డు చట్టం ఉనికిలోకి వచ్చింది.అన్ని మతాలను సమానంగా చూడాలన్నది భారత రాజ్యాంగం నిర్దేశం ,పాలకుల ప్రాథమిక కర్తవ్యం,పాలన ప్రాథమిక సూత్రం కూడా ఇదే ,మోడీ ప్రభుత్వం తన మంద బలాన్ని ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఎలా బలి తీసుకుంటుందో చెప్పడానికి వక్ఫ్ సవరణ చట్టానికి ఆమోదం పొందిన తీరే నిదర్శనం అన్నారు.లౌకిక శక్తులుగా చెప్పుకునే టిడిపి,జనసేన పార్టీలు పార్లమెంట్లో చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలియజేయడం మైనార్టీలకు ద్రోహం చేయడం తప్ప మరోటి కాదన్నారు.మైనార్టీ హక్కుల కోసం వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా ఈనెల 23న నందికొట్కలో జరిగే ర్యాలీకి ప్రజలు మద్దతు తెలియజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.గోపాలకృష్ణ, పి.పకీర్ సాహెబ్, ఎస్.ఉస్మాన్ భాష, అబ్దుల్ రషీద్,దూదేకుల బాబు,కొంగర వెంకటేశ్వర్లు, మాసూం సాహెబ్, ఆయిల్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి కె.ప్రసాద్ రెడ్డి చేయుత...!

- పేదల పాలిటి పెన్నిధి కె.ప్రసాద్ రెడ్డి
- పేదల పెళ్లిళ్లకు చేయూత
- అభివృద్ధి,పెళ్లి,శుభకార్యాలకు ఆర్థిక సాయం



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి పేదింటి దేవుడిగా ప్రశంసలు అందుకుం టున్నారు.అభివృద్ధి, గ్రామ సమస్యలు, పెళ్లిళ్లు, శుభకార్యాలు ఎక్కడ జరిగిన తన దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తున్నారు. ఇప్పటికే కోహీర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలకు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. జహీరాబాద్ నియోజక వర్గమే కాకుండా మునిపల్లిలో సైతం సేవా కార్యక్రమాల నిర్వహి ంచి ప్రశంసలు అందుకుంటున్న ప్రసాద్ రెడ్డి, బుధవారం కోహీర్ మండలంలోని పిచేర్యాగడి పాత తాండలో శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన రామావత్ కిషన్ - కవిత బాయి,కుమార్తె వివాహానికి తాను ఏర్పాటు చేసిన కెపిఆర్ సైన్యం ద్వారా రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తాను అందుబాటులో లేకపోయినా కెపిఆర్ సైన్యం ద్వారా సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం చేయడంతో ప్రసాద్ రెడ్డికి తాండ వాసులు, గ్రామస్తులు ప్రత్యేక దాతృత్వానికి నీరాజనం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ ,తాండ నాయక్ - రామావత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు రామావత్ మంగు,రామావత్ నర్సిములు, రామావత్ విజేందర్,రామావత్ సోమ్లా, రామావత్ గోపాల్,ప్రేమ్,బానోత్ మోహన్ ,రవి,రమేష్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## పీచేర్యాగడి గ్రామంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల కేంద్రమైన కోహీర్ మరియు పీచేర్యాగడితో పాటు మండల పరిధిలోని,మాచిరెడ్డిపల్లి, సజ్జాపూర్ బిలాల్‌పూర్,దిగ్వాల్ చింతలఘట్టు తదితర గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.యేసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలు గురించి ఆయా సంఘం కాపరులు వాక్యోపదేశం చేశారు. 40 రోజులపాటు ఉపవాసాలు నిర్వహించిన క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే చివరి రోజు ఆయా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించి దేవుని స్తుతించారు. మండలంలోని పలు చర్చిల వద్ద భోజనాలు,పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు.

## సిరికొండ మండలంలో భారీ గాలితో కూడిన వర్షం



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలంలో వివిధ గ్రామాలలో శుక్రవారం సాయంత్రం భారీ గాలితో వర్షం కురిసింది.గాలి వర్షానికి నర్సింగ్ పల్లి గ్రామంలో వడ్ల బాలకృష్ణ కు చెందిన వడ్ల పని చేసి రేకుల షెడ్డు భారీ కాలులతో రేకులు కొట్టుకొని పోయి రోడ్డుపై పడ్డాయి మనుషులు లేకపోవడంతో ప్రమాదం ఏం జరగలేదని తెలిపారు.ఈ భారీ గాలితో పెంకుటిల్లు బెంగళూరు కూన ఇంటి పైకప్పు నుండి కింద పడిపోయాయని నవీన్ తెలిపారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ పట్టణం శాంతినగర్ హనుమాన్ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు శుక్రవారం నాడు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ చేతుల మీదుగా ప్రారంభింపచేసిన ఆలయ కమిటీ సభ్యులు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట సాగర్,ఉపాధ్యక్షుడు కృష్ణ చారి, శ్రీశైలం ఆచారి, మాధవరెడ్డి,మఠం విశ్వనాథ్,జగదీశ్వర్, ధన్నారం మాణిక్ ,అప్పం శ్రవణ్, సంతోష్, భరత్ ఓజ తదితరులు పాల్గొన్నారు.

## శత్రువులను క్షమించిన యేసు క్రీస్తు అందరికి ఆదర్శం

- బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శిలువ పై ఉన్న చివరి క్షణాల్లో కూడా శత్రువులను సైతం క్షమించి తన ప్రేమతత్వాన్ని చాటిన ఏసుక్రీస్తు జీవితం ప్రజలందరికీ ఆదర్శమని ఏలువారిగూడెం బేతేలు ప్రార్థన మందిరం పాస్టర్ నందిగామ అమృత రెడ్డి అన్నారు. మండల పరిధిలో తిరుమలాయపాలెం పిండిప్రోలు సుబ్లేడు మాదిరిపురం, బీరోలు, కాకరవాయి, ఏలూవారిగూడెం,గోపాలపురం,మేడిదపల్లి,కొక్కిరేణి పలు గ్రామాల్లో సిఎస్ఐ ఆర్ సి ఎం మేడగది బేతేలు ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బేతేలు ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి మాట్లాడుతూ.. యేసుక్రీస్తు మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమా హృదయం కలిగి తన బోధనలతో ప్రజలను మంచి వైపు నడిపించారాని తెలిపారు. మనుషుల మధ్య సామరస్యం ఉండాలని,త్యాగనితి కలిగి ఉండాలని,తోటివారికి నిస్వార్థ సేవ చేయాలనే క్రీస్తు బోధనలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పాస్టర్ అమృత రెడ్డి అన్నారు.గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజాము నుండి ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం వివిధ గ్రామాల్లో క్రైస్తవులు పురవీధుల్లో సిలువ మార్గం నిర్వహించారు. శిలువ వేసిన సమయంలో ఏసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ధ్యానం, ప్రార్థన సందేశాలను క్రైస్తవ మందిరంలో పంచుకు న్నామని అమృత రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలివారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి సిస్టర్ ఉమా గ్రే స్, పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి, యోనా రెడ్డి,సంపత్ రెడ్డి,శాంత కుమార్, షద్రక్ స్టీఫెన్ కాలేబ్ అవరోణ్, పవన్, నిఖిల్,డేవిడ్, రాజు,ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తో పాటు తిరుమల యపాలెం సిఎస్ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి,పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్ బీరోలు సిఎస్ఐ చర్చి పాస్టర్ బి.సామేలు , కాకరవాయి సిఎస్ఐ చర్చి పాస్టర్ ప్రవీణ్,చౌటపల్లి చర్చి పాస్టర్ గిద్యోను,సుబ్లేడు సిఎస్ఐ చర్చి పాస్టర్ దత్తం రాజేష్,మేడిదపల్లి సిఎస్ఐ చర్చి పాస్టర్ జి.రమేష్ , మాదిరిపురం చర్చి పాస్టర్ పరిమళరావు,మేడ గది ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు తదితరు పాల్గొన్నారు.



## తెలంగాణలో ఒక్కో మనిషికి రెండు లక్షల అప్పు







- తెలంగాణ రాష్ట్ర జనాభా 4 కోట్లు అప్పు 8 కోట్లు
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలంలో కుర్దుల్ పేట్, మైలారం, చీమన్ పల్లి,ధూప్య తాండ, తాటిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి. 5 కోట్ల 83 లక్షలతో సబ్ స్టేషన్, మినీ బస్ స్టాప్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సీసీ రోడ్లు డ్రైనేజీలు,గ్రామ పంచాయతీ భవనాలు, వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. .తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది ప్రజలు ఉంటే,మాజీ సీఎం కెసిఆర్ 8 కోట్ల రూపాయలు అప్పు చేశారు. తెలంగాణ ప్రజలకు ఒక్కో మనిషిపై రెండు లక్షల రూపాయలు అప్పు ఉందని తెలిపారు.బిజెపి ప్రభుత్వం ఉన్న 17 రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఎందుకు ఇవ్వడం లేదు అని గ్రామ ప్రజలతో అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతు రుణమాఫీ, సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల లోపు గృహ జ్యోతి, సన్న వడ్లకు 500 బోనస్, 6 కిలోల ఉచిత సన్న బియ్యం, ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తామని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన మీ ఊరి వాడు ఏమి చేయలేదని గుర్తు చేశారు.గోవర్ధన్ ఉద్దేశించి మాట్లాడుతూ..ఇక్కడ ఉన్న గ్రామాలు ఏ ఒక్క అభివృద్ధి పనికి నోచుకోలేదని గుర్తు చేశారు. కెసిఆర్ కేటీఆర్ కవిత గోవర్ధన్ ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,గొల్ల ఎర్రన్న, యువజన నాయకుడు,ఉమ్మాజి నరేష్, రూరల్ యూత్ అధ్యక్షుడు మహేందర్,యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మొట్టల రామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, ఓబిసి జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్, కిసాన్ కేత్ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా నాయకుడు చందర్,సంతోష్ నాయక్, సంతోష్ ,రాజేశ్వర్ గౌడ్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్, కొండూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్,యావనంది గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి కింది నరేందర్, మైలారం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగ్లా నర్సారెడ్డి, చీమన్ పల్లి, తాట్ పల్లి,దూప్య తాండ,పంది మడుగు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, శ్రీనివాస్ భూమన్న, జాఫర్, కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎంతటి దారుణం...! యేసుక్రీస్తు శిలువ మరణం...!!



పార్టు...1

మన రక్షకుడు
ప్రభువైన యేసుక్రీస్తు
చిన్నచిన్న ఊర్లెన్నో తిరిగి తిరిగి
కొండలు గుట్టలు ఎక్కిఎక్కి
నాటుపడవల్లో సముద్రాలను
దాటి
అనేక కష్టాలుపడి అనేక
శ్రమలకోర్చి
అనేక ఉపమానాలతో జ్ఞానులకు
చక్కగా బోధించడం
మంచి విజ్ఞానాన్ని పంచడం
రోగులెందరినో బాగుచెయ్యడం

పాపులందరిని తన
పరిశుద్ధరక్తంతో కడగడం
ప్రభువు చేసిన గొప్ప నేరాలని
రోమ్ ప్రధానయాజకుల
అధికారుల అసత్య ఆరోపణలు
అందుకే క్రీస్తు చేయని నేరాలకు
సిలువపై తన పరిశుద్ధరక్తాన్ని
చిందించాల్సి వచ్చింది

ముళ్ళకిరీటం అల్లితలపై పెట్టినప్పుడు
ఆ ముళ్లు గుచ్చుకుంటున్నప్పుడు
ఆ ప్రేమామయుడు "అనుభవించిన
ఆ బాధ ఆ వేదన వర్ణనాతీతం",ఆపై
శిరస్సునుండి ధారలు ధారలుగా
ఆ ప్రభువు చిందించిన ఆ పరిశుద్ధరక్తం
మన పాపాలకై చెల్లించిన భారీమూల్యం

పార్టు...2

ఒళ్ళంతా రక్తసిక్తమయ్యేలా
రాక్షసుల్లా ఆ రోమా సైనికులు
లెక్కలేనన్ని కొరడాదెబ్బలు
ఒకరి తరువాత ఒకరు
మార్చిమార్చి కొట్టినప్పుడు...ఎర్రగా
దేహమంతా కందిపోయినప్పుడు...
ఆ అభిషిక్తుడు "అనుభవించిన
ఆ బాధ ఆ వేదన వర్ణనాతీతం", ఆపై
ఆ ప్రభువు చిందించిన ఆ పరిశుద్ధరక్తం
మన పాపాలకై చెల్లించిన భారీమూల్యం

"ప్రయాసపడి భారం మోయు ప్రజలారా
నాయొద్దకు రండి మీ భారం నాదేనన్న"
ఆ ప్రభువు భుజస్కంధాలమీద
బరువైన ఆ చెక్కశిలువను మోపి
కొరడాలతో కృరీరంగా కొట్టి కొట్టి...
ప్రధాన వీధులవెంట తిప్పితిప్పి...

కలువరి గిరిపైకి మోయించినప్పుడు
ఆ నిరపరాధి "అనుభవించిన
ఆ బాధ ఆ వేదన వర్ణనాతీతం",ఆపై
ఆ ప్రభువు చిందించిన ఆ పరిశుద్ధరక్తం
మన పాపాలకై చెల్లించిన భారీమూల్యం

పార్టు...3

అక్కడ అప్పుడు అందరు చూస్తుండగా
అదే సిలువపైన పడుకో బెట్టి
తన రెండుకాళ్ళల్లో రెండుచేతుల్లో
పదునైన మేకులు బలమైన సుత్తెలతో
గట్టిగా దిగకొడుతూ వున్నప్పుడు
పాపం ఆ ప్రభువు ప్రాణం ఎంతగా
విలవిలలాడి పోయిందోఎవరికి తెలుసు

పంపిన ఆ పరలోకపు తండ్రికి తప్ప
అప్పుడు ఆ రక్షకుడు"అనుభవించిన
ఆ బాధ ఆ వేదన వర్ణనాతీతం",
ఊఆపై ఆ ప్రభువు చిందించిన
ఆ పరిశుద్ధరక్తం
మన పాపాలకై చెల్లించిన
భారీమూల్యం

ముఖాన ఉమ్మివేసి పిడిగుద్దులుగుద్ది
"నీవు యూదులరాజువా"అంటూ
ఎగతాళిచ్చెస్తూ...హేళన చేస్తూ
ప్రక్కలోబల్లెముతో ఒక పోటు
పొడిచినప్పుడు..
ఆ ప్రజావైద్యుడు"అనుభవించిన
ఆ బాధ ఆ వేదన వర్ణనాతీతం",ఆపై
ఆ ప్రభువు చిందించిన ఆ పరిశుద్ధరక్తం
మన పాపాలకై చెల్లించిన భారీమూల్యం

శత్రువులందరు ఒక్కటై తనను
అంతక్రూరంగా అంత ఘోరంగా
అతిదారుణంగా హింసించినా
తనపై ఎన్నో నిరాధారమైన
నీలాప నిందలు మోపినా
"తండ్రి వీరేమి చేయుచున్నారో
వీరెరుగరు గనుక వీరిని క్షమించమని"
తన తండ్రిని వేడుకొని...

పార్టు...4


"ఈ దేవాలయాన్ని పడగొట్టి తిరిగి
మూడవ దినమున నిర్మించెదనని"
నర్మగర్భంగా పలికి శిలువపై తాను
ఒక "బలిపశువులా" వ్రేలాడి వ్రేలాడి
విలపించి...విలపించి..
నిస్సహాయులై దూరంగా నిలబడి
గుండెలు బాదుకుంటూ...
కన్నీరుమున్నీరయ్యే...
లక్షలాది మంది ప్రజలసాక్షిగా
ఆత్మను తండ్రికి అప్పగించి...
శిలువపై మరణించి,సమాధి చేయబడి
తిరిగి మూడవ దినమున మృత్యువును
జయించి లేచిన ఆ కరుణామయుడు

చేసిన నేరమేమి ? యేమీలేదు
పాపులందరి కొరకు తన ప్రాణాలను
త్యాగం చెయ్యడమే కావొచ్చు...

"నేను మంచి గొర్రెలకాపరినని
మంచికాపరి తన గొర్రెలమందకోసం
తన ప్రాణాలను ఫణంగా పెడతాడని"
ముందే పలికి ఒక "అమాయకపు
గొర్రెపిల్లలా" వధించబడడం కావొచ్చు...

"ఈ లోకానికి నేనే వెలుగునని" చెప్పి
పాపాంధకారంలో ఉన్న ప్రపంచ
ప్రజలందరికి "నిత్యజీవమనే
వెలుగును" ప్రసాధించడం కావొచ్చు...

కాని "తన దగ్గరకు వచ్చిన ప్రతివాడు
దప్పిక గొనడు ఆకలి గొనడ"ని పలికిన
ఆ ప్రభువుచెంతకు చేరిన ప్రతిపాపికిక
"ఆకలుండదు"...
"దాహముండదు"...
"మరణముండదు"...
"నిజమైన నిత్యజీవమే" తప్ప...



రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...
901107845020

# 34 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం....!


- ఆత్మార్,ఎర్రగడ్డ తండాల్లో 34 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం
- కరెంటు లేకపోవడంతో ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ వృద్ధులు,చిన్నారులు,సామాన్య ప్రజలు
- విద్యుత్ అంతరాయాన్ని తొలగించాలని కోరుతున్న ఆత్మార్,ఎర్రగడ్డ తాండ గ్రామాల ప్రజలు





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూరు సబ్ స్టేషన్ పరిధిలోని ఆత్మార్ ,ఎర్రగడ్డ తండా గ్రామాల్లో సుమారు 34 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ పూట గడిపారు. గురువారం సాయంత్రం పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఈదురు గాలులతో, వడగళ్ల వానతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది.కురిసిన వర్షానికి అక్కడక్కడ ఇబ్బందులు ఎదురై విద్యుత్ సరఫరాకు 34 గంటలపాటు అంతరాయం కలిగింది.ముఖ్యంగా పెద్దేముల్ మండల పరిధిలోని ఆత్మారు,ఎర్రగడ్డ తండా గ్రామాల్లో 48 గంటలకు గాను దాదాపు 34 గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా గ్రామాల్లోని వృద్ధులు,చిన్నారులు, సామాన్య ప్రజలు విద్యుత్ సరఫరా సరిగ్గా లేక ఉక్కపోతతో ఇబ్బందులు పడుతూ పూట గడిపారు.ఇదిలా ఉంటే గాలివాన బీభత్సం కంటే ముందు 24 గంటల్లో సుమారు 10 గంటలపాటు ఆత్మారు, ఎర్రగడ్డ తండాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.తదుపరి ఎర్రగడ్డ తండా గ్రామంలో గురువారం ఉదయం 6 గంటలకు కరెంటు పోయి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చింది.గురువారం మళ్ళీ సాయంత్రం 5 గంటలకు ఒక్కసారిగా గాలివాన బీభత్సం సృష్టించడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి శుక్రవారం సాయంత్రం వరకు కరెంట్ రాలేదని దీంతో తాము నానా ఇబ్బందులు పడ్డామని ఎర్రగడ్డ గ్రామస్తులు వాపోయారు.గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో సామాన్య ప్రజల సెల్ ఫోన్ లలో పూర్తిగా చార్జింగ్ లేక ఫోన్లన్నీ ఒక్కసారిగా మూగబోయాయి.మరోవైపు విద్యుత్ సరఫరా ఇబ్బందితో గ్రామాల్లో త్రాగునీటి ట్యాంకులలో నీటిని నింపడానికి బోర్ మోటార్లు నడువక ఆత్మార్, ఎర్రగడ్డ తండా గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో త్రాగునీరు కూడా సరిగ్గా రాక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీలైనంత త్వరగా ఆత్మార్, ఎర్రగడ్డ తాండ గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయంను తొలగించాలని కోరుకుంటున్నారు.

### కరెంట్ లేక 34 గంటలు ఇబ్బందులు పడ్డాం



మా గ్రామంలో సుమారు 34 గంటల పాటు కరెంటు లేదు.గురువారం ఉదయం 6 గంటలకు కరెంటు పోయి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చింది.మళ్లీ సాయంత్రం 5 గంటలకు గాలివాన బీభత్సానికి కరెంటు పోయి శుక్రవారం సాయంత్రం వరకు కరెంట్ రాలేదు. దీంతో 34 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో నానా ఇబ్బందులు పడ్డాం.కనీసం సెల్ ఫోన్లలో చార్జింగ్ లేక ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్ అయ్యాయి. సమాచారం పరంగా నానా ఇబ్బందులు ఎదుర్కొన్నాము.విద్యు అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యుత్ సరఫరాను తొలగించాలని కోరుతున్నాను.

**సురేష్,ఎర్రగడ్డ తాండ గ్రామస్తుడు, పెద్దేముల్ మండలం**



# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్



**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద పోలీసుల వాహనాల తనికి నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి ఒక నెంబర్ లేని పల్సర్ బైక్ పైన ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించిన వారిని ఆపి విచారించగ ప్రేమ్ కుమార్. 21సం,లు 7 మంది మైనర్లు కలసి గుమ్మడిదల పి.యస్ పరిది లో 2 బుల్లెట్ బైక్ లు, 1 స్కూటీ మరియు దుండిగల్ పి.యస్ పరిది లో 2 బైక్ లు మరియు నర్సాపూర్ పి.యస్ మెదక్ జిల్లా పరిది లో1 బైక్ మరియు చిట్యాల పి.యస్ నల్గొండ జిల్లా పరిదిలో 1 బైక్ మొత్తం 7 వాహనాలను చోరీ పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. చోరీలకు పాల్పడ్డ వారి నుండి వద్ద 7 ద్విచక్ర వాహనాలను మరియు వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసును సి సి కెమెరాల ద్వారా ఛేదించిన సిబ్బంది కిషోర్ మరియు అద్వైత రెడ్డిని పటాన్ చేరు డి.యస్.పి రవీందర్ రెడ్డి వారిని అభినందించారు.

# వైభవంగా బేతాళ స్వామికి జాతర బండ్ల ప్రదర్శన

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- బేతల స్వామి దర్శించుకున్న రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్



**అల్లాదుర్గం, స్నేహిత ఎక్స్ ప్రెస్:** మెదక్ జిల్లా ఏడుపాయల జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బేతాళ స్వామి కి వైభవంగా కన్నుల పండుగ ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు గ్రామ పురవీధుల గుండా ఎడ్లబండ్లను రంగురంగుల సుందరంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో,డప్పు వాయిద్యాల నడుమ ఆటపాటలతో,బేతాళ స్వామికి గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ ఆలయం చుట్టు 5 ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాలను తిలకించడానికి కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల నుండే కాకుండా తెలంగాణ జిల్లాల నుండి,మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఉత్సవాలను తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం జనజాతరగా మారింది.ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ దర్శించుకున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు, తదితరు నాయకులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి,ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతరలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండల న్యూస్ తెలంగాణ రిపోర్టర్ గణేష్ గౌడ్ కూతురు వివాహానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హాజరై. నూతన వధూవరులను కలకాలం పిల్లాపాపలతో నిండు నూరేళ్లు జీవించాలని అక్షంతలు చల్లి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి,డిసిసి ప్రధాన కార్యదర్శులు వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న,రూరల్ యూత్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటవెలది పద్యాలు

ధనము లేని నాడు దరిచేర రెవ్వరు
పైసలేక మనిషి పలుచ నగును
చేత బెల్లమున్న చేరవా యీగలు
శరణు రామలింగ! శరణునీకు!

దాన గుణము లేక ధనమున్న వ్యర్థము
లోభినెవడు మెచ్చు లోకమందు
ధరణియందువెలుగు దానధర్మముజేసి
శరణు రామలింగ! శరణు నీకు!

తాను జెప్పె దల్ల తత్వమను నొకడు
యెదుటివాని మనసునెరుగడొకడు
నచ్చువిధము చెప్పు నొచ్చునటులగాదు
శరణు రామలింగ! శరణు నీకు!

ప్రాణమున్న వరకు పాకులాటనరుడా
యెల్లిపోయె నాడు యెవరురారు
ఆస్తిపాస్తు లొచ్చి ఆపవుప్రాణమున్
శరణు రామలింగ! శరణు నీకు

అత్తకోడ లన్న ఆనాటి కాలమే
మంచినెంచి వారు మసులుకొనిరి
అసలుగానమిపుడు అలనాటి ప్రేమలు
శరణురామలింగ!శరణు నీకు !



బైండ్ల నర్సింహులు
వికారాబాద్
7989938530

# మంత్రి సార్ కు కృతజ్ఞతలు...!



- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత డబ్బులు విడుదల
- ఇంచార్జ్ ని సన్మానించిన లబ్ధిదారులు

**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి,నిర్మాణం చేసిన కొద్ది రోజులకే మొదటి విడత డబ్బులు విడుదల చేసిన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కూసుమంచి మండలం ధర్మతండాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 16మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేశారు.ఈ మేరకు లబ్ధిదారులు లెంటల్ లేవల్ ఇండ్లు నిర్మాణం చేయగా వారందరికి బుధవారం మొదటి విడత రూ.1లక్ష చొప్పున విడుదల చేశారు.దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కాకుండానే మొదటి విడత డబ్బులు విడుదల చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వమని కొనియా డారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు మొదటి విడత డబ్బులను సమయానుకులంగా విడుదల చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

### క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డిని సన్మానించిన లబ్ధిదారులు..

ధర్మతండా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు అకౌంట్లలో జమకావడంతో ఆ లబ్ధిదారులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి,కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొం డపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సేట్రామ్ నాయక్,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ,గ్రామస్తులు భద్రు నాయక్,సురేష్ నాయక్, సురభి నాయక్, నాగేశ్వరావు నాయక్,బానోత్ కళావతి, తారాచంద్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

- ముస్లిం నాయకులు

**మోమిన్ పెట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వక్ఫ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేసి ముస్లింల ఆస్తులకు రక్షణ కల్పించాలని చేయాలని ముస్లిం మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో వక్ఫ్ అమేండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ వెంటనే రద్దు చేయాలని జిమ్మా మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చెయ్యని యెడల భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా భూభారతి అమలు



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శుక్రవారం అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ )ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలపైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు,సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని,ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు.భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాగేష్ ,ఆర్డిఓ రమాదేవి తాసిల్దార్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రావు,మాజీ ఎంపిటిసి విట్టల్ రెడ్డి, చంద్రశేఖర్ రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.